

RNI: APTEL/2010/36742

న్యూస్ వార్
వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | బుధవారం 1, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :13 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి( సీఐడీ నోటీసులు ఇచ్చింది. కౌశిక్ రెడ్డితో పాటు మరో 20 మందికి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 29న సమ్మక్క – సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి హంగామా చేసిన విషయం తెలిసిందే. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు.

వార్త 2లో

# ఇరాన్ అణు కేంద్రక నగరంపై అమెరికా దాడులు..

ఇరాన్ అణు కేంద్రక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా భీకర దాడులు చేసింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై బంకర్ బస్టర్లతో విరుచుకుపడింది. రెండు వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో దాడులు చేయడ ంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. ఈ దాడికి సంబంధించిన వీడి యోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో పంచుకున్నారు. అయితే దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదుల). ఇస్ఫహాన్‌లో ఇరాన్ ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేసినట్టు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది.

వార్త 2లో





## హైదరాబాద్‌లోని జయలలిత నివాసం సీజ్

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ అయింది. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమ వారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

వార్త 2లో

## కల్తీసారా తాగొద్దంటే బద్నాం చేస్తారా?..


### ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్

తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరా బాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయా రుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు.



వార్త 2లో

## ఉక్రెయిన్‌ను సాయం కోరిన గల్ఫ్ దేశాలు! ఇరాన్‌కు చెక్ పెట్టే డీల్!



షాహిద్ డ్రోన్స్‌తో విరుచుకుపడుతున్న ఇరాన్ గల్ఫ్ దేశాలను, అమెరికాను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రత్యర్థులు ఊహించని స్థాయిలో నష్టం కలిగిస్తోంది. ఈ డ్రోన్‌లను అడ్డుకునేందుకు ఖరీదైన ఇంటర్‌సెప్టర్ మిసైల్స్ వాడుతూ అమెరికా, గల్ఫ్ దేశాలు ఆర్థికంగా భారీ స్థాయిలో నష్టపోతున్నాయి. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు తాజాగా గల్ఫ్ దేశాలు ఉక్రెయిన్ సాయాన్ని అర్థించాయట.

వార్త 2లో



## బీజేపీలో చేరిన టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్.. బెంగాల్ నుంచి పోటీ

వార్త 2లో

## ప్రజా సమస్యలపై పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చాం

రాష్ట్ర బడ్జెట్ డొల్ల కావున..ఆరు గ్యారెంటీల హామీ లేనందున పత్రాలు చింపామని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారని, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..కోటి మంది మహిళలకు నెలానెలా రూ. 2500 ఇస్తామన్నారని, ప్రభుత్వ మోసాన్ని తెలిపేందుకు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపామని అన్నారు.

2



## ఆ నీళ్లను చంద్రబాబుకు గురుదక్షిణగా ఇస్తున్నారా ? : నిరంజన్ రెడ్డి



హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో నిర్లక్ష్యానికి కారణం కాంగ్రెస్ పార్టీనే అని బిఆర్ఎస్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. కృష్ణానదిపై కట్టాల్సిన ప్రాజెక్టు లు కట్టకుండా కాంగ్రెస్ ఉసురుపోసుకు ంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి గురుదక్షిణ కింద కృష్ణా జలాలు ఆంధ్రాకు తరలిస్తున్నాడని, తాత్కాలిక కేటాయింపులకు కూడా కట్టుబడి ఎపి, రేవంత్ సర్కార్ ఉన్నారని విమర్శించారు. కృష్ణా నీళ్లను అడ్డగోలుగా ఎపి వాడుకుంటున్నా చోద్యం చేస్తుందని, నల్గొండ జిల్లాలో నోటికాడికొచ్చిన పం టలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. తెలంగాణకు తక్కువ వాడుకుని ఆంధ్రాకు గురుదక్షిణ చెల్లిస్తారా? అని ప్రశ్నించారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి నీళ్లు, రైతాంగ సమస్యలపై మాట్లాడ రని, పోలవరం బనకచర్లతో 114 టిఎంసిల నీటిని యధేచ్ఛగా తీసుకుపోతున్నారని ధ్వజమెత్తారు. ఎపిని నిలువరించకుండా, కెఆర్ఎంబికి లేఖ రాయకుండా..తమాషా చేసి ఎవరిని ఫూల్ చేయాలనుకుంటున్నా రని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

కరీంనగర్, న్యూస్‌వార్ ప్రతినిధి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి( సీఐడీ నోటీసులు ఇచ్చింది. కౌశిక్ రెడ్డితో పాటు మరో 20 మందికి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 29న సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి హంగామా చేసిన విషయం తెలిసిందే. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. హుజురాబాద్‌లో నమో దైన కేసును ప్రభుత్వం సీఐడీకి బదిలీ చేసింది. ఈ కేసుపై సీఐడీ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు నోటీసు లు ఇచ్చిన సీఐడీ.. ఏప్రిల్ 4న హైదరాబాద్ లక్డీకాపూల్‌లో ఉన్న సీఐడీ కార్యాల యంలో విచారణకు హాజరుకావాల్సిందిగా స్పష్టంగా పేర్కొంది. సమ్మక్క-సాలరమ్మ జాతర సందర్భంగా కౌశిక్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు కూడా ఆందోళన చేశారు. దీంతో వారందరినీ హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నోటీసులు ఇచ్చారు సీఐడీ అధికారులు. దాదాపు 20 మందికి నోటీసులు అందజేశారు. సీఐడీ నోటీసులపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే సీఐడీ నోటీసులు జారీ చేసిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# కల్తీసారా తాగొద్దంటే బద్నాం చేస్తారా?..

## ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయారుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పసారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా సినీతారలపై అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీతారలు కూడా టెస్ట్ చేయించుకోవాలని ఆయన సూచించారు. వారిపైనే అధికంగా డ్రగ్స్ ర్యూమర్స్ ఉన్నాయని గుర్తుచేశారు. కానీ రాజకీయ నాయకులపై ఈ పుకార్లు తక్కువేనన్నారు. ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలంటూ సినీనటులకు సూచించారు. డ్రగ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే షూటింగ్స్‌లో పాల్గొనేందుకు అనుమతించాలని ఆయన స్పష్టం చేశారు.డ్రగ్స్ బారినపడిన వారు చిత్ర పరిశ్రమలలోనే అధికంగా ఉన్నారని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. సీఎం రేవంత్ మద్యం, ధూమం వంటివాటికి దూరంగా ఉంటారన్నారు. తాము కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనుకుంటున్నామని అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పసారాకు శతాబ్దాల చరిత్ర ఉందని అనిరుధ్‌రెడ్డి ఇటీవల వెల్లడించారు. ఈ రకమైన సారా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. గతంలో దీన్ని తాగి 110 ఏళ్లు బతికారని ఆయన వివరించారు. అనిరుధ్ వ్యాఖ్యలపై ప్రజలు తమదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు.

# హైదరాబాద్‌లోని జయలలిత నివాసం సీజ్

హైదరాబాద్, ( న్యూస్‌వార్ ప్రతినిధి

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ అయింది. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమ వారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీం4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. నిన్న(సోమవారం) జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయ లలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయి తీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయల లితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చా లని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.

# బీజేపీలో చేరిన టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్.. బెంగాల్ నుంచి పోటీ

న్యూఢిల్లీ: టెన్నిస్ దిగ్గజ క్రీడాకారుడు, 18 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ విజేత లియాండర్ పేస్ భారతీయ జనతా పార్టీ లో మంగళవారంనాడు చేరారు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, సుకాంత మజుందార్ సమక్షంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో లియాండర్ పేస్ పోటీ చేసే అవకాశం ఉంది. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి. పార్టీలో చేరే అవకాశం ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు ఈ సందర్భంగా లియాండర్ పేస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇది టికెట్ వ్యవహారం కాదని, ఇదో బాధ్యతని చెప్పారు. 'ఖేలో ఇండియా'తో దేశానికి, యువతకు సేవచేసే అవకాశం తనకు వచ్చిందన్నారు. యువతకు ప్రధానమంత్రి ఇస్తున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని అదే అకింతభావంతో యువతపై తాను దృష్టి సారిస్తానని చెప్పారు.లియాండర్ పేస్‌కు కోల్‌కతా వంటి అర్బన్ ప్రాంతాల్లో మంచి గుర్తింపు ఉండటంతో ఆయనను పశ్చిమబెంగాల్ ఎన్నికల బరిలో దింపాలని బీజేపీ ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. పేస్‌కు ఉన్న క్లీన్ ఇమేజ్‌తో ఎగువ మధ్య తరగతి ఓటర్లు, పట్టణ ప్రాంత నియోజకవర్గాలు, క్రీడాభిమానులను మరింతగా ఆకర్షించవచ్చని బీజేపీ భావిస్తోంది.దేశంలోని ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుల్లో ఒకరైన లియండర్ పేస్.. టెన్నిస్ డబుల్స్‌లో ప్రపంచ ఖ్యాతి పొందారు. ఒలింపిక్ మెడల్ విజేత మాత్రమే కాకుండా ఏడు ఒలింపిక్స్ గేమ్స్ ఆడిన క్రెడిట్ ఆయనదే. 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకుని టెన్నిస్‌లో ఒలింపిక్ మెడల్ గెలుచుకున్న తొలి ఆసియన్‌గా గుర్తింపు పొందారు. గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్లలో అనేక విజయాలను ఆయన సొంతం చేసుకున్నారు. ఫ్రెంచ్, యూఎస్ ఓపెన్స్‌లో మూడుసార్ల చొప్పున, ఆస్ట్రేలియా, వింబుల్డన్ టైటిల్స్‌ను ఒక్కోసారి గెలుచుకోవడమే కాకుండా మెన్స్ డబుల్స్‌లో పలు టైటిల్స్ గెలుచుకున్నారు. 10 మిక్స్‌డ్ డబుల్స్ గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలుచుకుని టెన్నిస్ చరిత్రలోనే అత్యంత సక్సెస్‌ఫుల్ డబుల్ ప్లేయర్స్‌గా పేరు తెచ్చుకున్నారు. ఇండియాలోని ప్రముఖ టెన్నిస్ ప్లేయర్లలో ఒకరైన మహేశ్ భూపతి భాగస్వామ్యంతో అనేక విజయాలు సాధించారు పేస్. ప్రస్తుతం.. బెంగాల్ టెన్నిస్ అసోయేషన్ అధ్యక్షుడిగా లియాండర్ పేస్ ఉన్నారు.

# ఇరాన్ అణు కేంద్రక నగరంపై అమెరికా దాడులు..

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి



ఇరాన్ అణు కేంద్రక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా భీకర దాడులు చేసింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై బంకర్ బస్టర్లతో విరుచుకుపడింది. రెండు వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో దాడులు చేయడంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. ఈ దాడికి సంబంధించిన వీడియోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో పంచుకున్నారు. అయితే దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదుల). ఇస్ఫహాన్‌లో ఇరాన్ ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేసినట్టు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది. ఇస్ఫహాన్‌పై వరుస దాడులు జరగడంతో ఆ ప్రాంతంలో భారీగా మంటలు చెలరేగుతున్నట్టు పేర్కొంది. అయితే ఈ దాడులపై ఇరాన్ ఇప్పటివరకు స్పందించలేదు. కాగా, ఇస్ఫహా న్‌లోని ఓ భూగర్భ కేంద్రంలో సుమారు 540 కిలోల యురేనియం నిల్వలను ఇరాన్ దాచినట్టు వార్తలు వస్తున్నాయి. ఆ యురేనియం నిల్వల లక్ష్యంగానే తాజా దాడులు జరిగినట్టు సమాచారం. కాగా, తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌పై భారీగా దాడులు చేస్తామని ఇప్పటికే ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. మరోవైపు అమెరికాతో ఒప్పందానికి అంగీకరించేది లేదని ఇరాన్‌కు చెందిన పలువురు కీలక నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా దాడులకు దిగినట్టు తెలుస్తోంది.

# ఉక్రెయిన్‌ను సాయం కోరిన గల్ఫ్ దేశాలు! ఇరాన్‌కు చెక్ పెట్టే డీల్!

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

షాహిద్ డ్రోన్స్‌తో విరుచుకుపడుతున్న ఇరాన్ గల్ఫ్ దేశాలను, అమెరికాను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రత్యర్థులు ఊహించని స్థాయిలో నష్టం కలిగిస్తోంది. ఈ డ్రోన్‌లను అడ్డుకునేందుకు ఖరీదైన ఇంటర్‌సెప్టర్ మిసైల్స్ వాడుతూ అమెరికా, గల్ఫ్ దేశాలు ఆర్థికంగా భారీ స్థాయిలో నష్టపోతున్నాయి. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు తాజాగా గల్ఫ్ దేశాలు ఉక్రెయిన్ సాయాన్ని అర్థించాయట. షాహిద్ డ్రోన్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేయగలిగిన స్టింగ్ ఇంటర్‌సెప్టర్‌ల కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో గతవారం ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఒక్కో షాహిద్ డ్రోన్ ఉత్పత్తికి గరిష్ఠంగా 30 వేల డాలర్లు (రూ.28 లక్షలు) మాత్రమే ఖర్చు అవుతాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో, ఇరాన్ నెల రోజుల వ్యవధిలోనే వేల కొద్దీ షాహిద్ డ్రోన్స్‌ను, ఇతర మిసైల్స్‌ను రంగంలోకి దించింది. వీటిని అడ్డుకునేందుకు అమెరికా, గల్ఫ్ దేశాలు ఖరీదైన పాట్రియట్ మిసైల్స్, థాడ్ గగనతల రక్షణ వ్యవస్థలను రంగంలోకి దించాయి. భారీ సంఖ్యలో షాహిద్ డ్రోన్స్ వచ్చిపడుతుండటంతో ఈ వ్యవస్థలు వాటన్నిటినీ అడ్డుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. మిసైల్ నిల్వలు వేగంగా తరిగిపోతున్నాయి. ఉత్పత్తి భారంగా మారింది.వాస్తవానికి రష్యాతో యుద్ధం తొలి నాళ్లల్లో ఉక్రెయిన్ కూడా దాదాపు ఇదే పరిస్థితిని ఎదుర్కొందని పరిశీలకులు చెబుతున్నారు. అప్పట్లో ఇరాన్ సరఫరా చేసిన షాహిద్ డ్రోన్స్‌తో ఉక్రెయిన్ దళాలపై రష్యా కూడా ఇదే రీతిన విరుచుకుపడింది. ఉక్రెయిన్‌కు ఐరోపా దేశాలు, అమెరికా నుంచి అత్యాధునిక ఆయుధాలు కూడా ఆశించిన మేర అప్పట్లో అందలేదు. ఈ క్రమంలో ఉక్రెయిన్ స్వయంగా రంగంలోకి దిగి షాహిద్ డ్రోన్స్‌ను సమర్థవంతంగా అడ్డుకునే స్టింగ్, బుల్లెట్ ఇంటర్‌సెప్టర్‌లను రూపొందించిందట. షాహిద్ కంటే తక్కువ ధరకు, మరింత వేగంగా ఉత్పత్తి చేసేలా వీటిని డిజైన్ చేసింది. షాహిద్ డ్రోన్స్‌ను కూల్చడంలో ఇవి




విజయం సాధించినట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఫలితంగా 2025 నుంచి ఉక్రెయిన్ రష్యాకు కొంత మేర బ్రేకులు వేయగలిగింది. రష్యా వేల కొద్దీ సంఖ్యలో ప్రయోగించిన షాహిద్ డ్రోన్స్‌ను విజయవంతంగా కూల్చివేసింది.ఉక్రెయిన్ రూపొందించిన స్టింగ్ ఇంటర్‌సెప్టర్ గంటకు గరిష్ఠంగా 340 కిలోమీటర్ల వేగంతో 10 వేల అడుగుల ఎత్తున ప్రయాణిస్తూ లక్ష్యాన్ని ఛేదించగలదు. థర్మల్ ఇమేజింగ్ కెమెరాల సాయంతో ఇది టార్గెట్‌ను గుర్తించి ధ్వంసం చేస్తుంది. ఇక బులెట్ ఇంటర్‌సెప్టర్ ఏఐ సాయంతో లక్ష్యాన్ని గుర్తించి ధ్వంసం చేయగలదని నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు పీ1- సన్, ఆక్టోపస్ 100, ఓడిన్ విన్‌హిట్ వంటి ఇంటర్‌సెప్టర్‌లను కూడా ఉక్రెయిన్ సిద్ధం చేసుకుందట. ఈ నేపథ్యంలో స్టింగ్ ఇంటర్‌సెప్టర్‌లను తమకూ సరఫరా చేయాలని ఖతర్, యూఏఈ, సౌదీ అరేబియాలు ఒప్పందం కుదుర్చుకున్నాయట. ఇందుకు ప్రతీగా రష్యాను అడ్డుకునే అత్యాధుని మిసైల్ వ్యవస్థలను ఉక్రెయిన్ కోరిందట.వాస్తవానికి ఈ స్థితి వస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇజ్రాయెల్, అమెరికాల కంటే ముందే గుర్తించారు. యుద్ధం మొదలు కాగానే హెచ్చరికలు కూడా చేశారు. 'షాహిద్ డ్రోన్స్‌ను తాము కొన్నేళ్లుగా విజయవంతంగా అడ్డుకుంటున్నాము. ఈ తరహా అనుభవం ప్రపంచంలో మాకు తప్ప మరెవరికీ లేదు. ఈ విషయాన్ని ప్రపంచదేశాలు ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నాయి. మా సాయం కావాలంటే వెంటనే చేస్తాం' అని ఇరాన్ యుద్ధం మొదట్లోనే జెలెన్‌స్కీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అయితే, చిట్టచివరి ప్రత్యామ్నాయంగా మాత్రమే జెలెన్‌స్కీ సాయాన్నికోరతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో అన్నారు. కానీ జెలెన్‌స్కీ ఊహించినట్టుగా నెల రోజుల వ్యవధిలోనే పరిస్థితులు తారుమారు అయ్యాయని పరిశీలకులు కామెంట్ చేస్తున్నారు

# ప్రజా సమస్యలపై పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చాం : హరీష్ రావు

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

రాష్ట్ర బడ్జెట్ డొల్ల కావున..ఆరు గ్యారెంటీల హామీ లేనందున పత్రాలు చింపామని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారని, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..కోటి మంది మహిళలకు నెలానెలా రూ. 2500 ఇస్తామన్నారని, ప్రభుత్వ మోసాన్ని తెలిపేందుకు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపామని అన్నారు. తెలంగాణ ప్రజల గొంతుకగా బిఆర్ఎస్ వ్యవహరిస్తోందని తెలియజేశారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని వెనక్కి తగ్గారని, నీటిపారుదలశాఖ పద్దుపై చర్చ సమయంలో బిఆర్ఎస్ నేతలను సస్పెండ్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్లు, ఉద్యోగాలపై నిలదీశామని, కాంగ్రెస్ వచ్చాక 16 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు సభలో ప్రభుత్వమే చెప్పిందని అన్నారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు సిఎం రేవంత్ రెడ్డి చెప్పేవి కాకి లెక్కలు అని మండిపడ్డారు. చేశారు. శాసనసభలో సిఎం పహల్వాన్ భాష మాట్లాడారని, కత్తుల కోలాటంతో తలలు తీస్తామంటే ఎథిక్స్ కమిటీకి సిఫార్స్ చేయలేదని అన్నారు. ప్రజా సమస్యలపై పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై తమ పోరాటం కొనసాగుతుందని హరీష్ రావు పేర్కొన్నారు.



# ఆలయంలో తొక్కిసలాటపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి..రూ.2 లక్షల చొప్పున సాయం

నలంద (బీహార్):

బీహార్‌లోని నలంద జిల్లాలో విషాద సంఘటన చోటుచేసుకుంది. శీతల మాతను దర్శించుకునేందుకు ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటన దీప్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మఘ్రా గ్రామంలో జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే





దీప్‌నగర్ స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులందరూ మహిళలేనని.. స్థానికుల సహాయంతో, గాయపడిన వారిని వెంటనే చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరపనున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. "బీహార్‌లోని నలంద జిల్లాలో జరిగిన దుర్ఘటన అత్యంత బాధాకరం. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను," అని ఆయన పేర్కొన్నారు. "మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుండి రూ. 2 లక్షల చొప్పున ఎక్స్-గ్రేషియాను ప్రధాని మోడీ ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున అందించనున్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# ముంచుకొస్తోంది డిజిటల్ డ్రగ్!

**టెక్నాలజీ మనిషి జీవితాన్ని సులభతరం చేయాలి. కానీ అదే టెక్నాలజీ మనిషి మెదడును తన గుప్పిట్లోకి తీసుకుని బానిసను చేస్తే? సరిగ్గా ఇదే అంశంపై కాలిఫోర్నియా జ్యూరీ ఇచ్చిన తీర్పు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సోషల్ మీడియా వ్యసనానికి మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్), యూట్యూబ్ వంటి సంస్థలే బాధ్యత వహించాలని కోర్టు స్పష్టం చేస్తూ, 6 మిలియన్ డాలర్ల జరిమానా విధించడం ఒక చారిత్రాత్మక పరిణామం. సోషల్ మీడియా అనేది కేవలం సమాచార మార్పిడి వేదిక మాత్రమే కాదు, అదొక పకడ్బందీగా రూపొందించబడిన 'డిజిటల్ సైకాలజీ'. వినియోగదారుడు యాప్‌ను క్లోజ్ చేయకుండా నిరంతరం స్క్రోల్ చేస్తూనే ఉండేలా చేసే 'ఇన్‌ఫైనైట్ స్క్రోలింగ్', ఆటో-ప్లే ఫీచర్లు యాదృచ్ఛికంగా వచ్చినవి కావు. అవి యూజర్ల మెదడులో డోపమైన్ విడుదలను ప్రేరేపించి, వారిని ఒక రకమైన మత్తులోకి నెట్టేలా డిజైన్ చేయబడ్డాయి. ఈ ఉచ్చులో పడి పసిపిల్లలు తమ సహజత్వాన్ని కోల్పోతున్నారు. ఇప్పటివరకు సోషల్ మీడియా వినియోగాన్ని వ్యక్తిగత అలవాటుగా మాత్రమే చూశాం. ఫోన్ ఎక్కువగా చూస్తున్నారు అంటే వారి తప్పే అని భావించాం.**

కానీ ఈ తీర్పు ఆ ఆలోచనను పూర్తిగా మార్చేసింది. వినియోగదారుల బలహీనతలను గుర్తించి, వారిని ఎక్కువసేపు యాప్‌లలోనే ఉంచేలా రూపొందించిన ఆల్గారిథమ్స్ కూడా ఒక కారణమని కోర్టు స్పష్టం చేసింది. అంటే ఇది కేవలం వినియోగదారుడి తప్పు మాత్రమే కాదు.. ఇది వ్యవస్థపరమైన సమస్య. సోషల్ మీడియా కంపెనీలు రూపొందించిన ఆటోప్లే, ఇన్‌ఫినిట్ స్క్రోలింగ్, నిరంతర నోటిఫికేషన్లు వంటి ఫీచర్లు సాధారణ సాంకేతిక సౌకర్యాలు కావు. అవి మన దృష్టిని బంధించే పద్ధతులు. మన మెదడు డోపమైన్‌పై ఆధారపడేలా చేసే ఒక మానసిక వ్యూహం. ఇది వినోదం పేరుతో వ్యసనాన్ని పెంచే డిజైన్. అందుకే నిపుణులు దీన్ని డిజిటల్ సైకాలజీగా పేర్కొంటున్నారు. ూశ్రీంశీ =ఝు - ఎల్‌డిఎఫ్ హ్యాట్రిక్ సాధించేనా? ఇక్కడ ముఖ్యంగా ఆందోళన కలిగించే విషయం పిల్లలపై పడుతున్న ప్రభావం. చిన్న వయస్సులోనే సోషల్ మీడియా వినియోగం ప్రారంభమవుతోంది. వాస్తవ ప్రపంచంతో పోల్చితే వర్చువల్ ప్రపంచమే వారికి నిజమైన జీవితం అనిపించే స్థితి వస్తోంది. అందం అంటే ఏమిటి? విజయం అంటే ఏమిటి? సంబంధాలు అంటే ఏమిటి? అన్న భావనలు కూడా సోషల్ మీడియా ప్రభావంతో మారిపోతున్నాయి. దీని ఫలితంగా ఆందోళన, ఒంటరితనం, డిప్రెషన్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. కాలిఫోర్నియా కోర్టు తీర్పు ఈ సమస్యను వ్యక్తిగత స్థాయి నుంచి సామాజిక స్థాయికి తీసుకువచ్చింది. ఇది ఇక ఒక కుటుంబ సమస్య కాదు. ఇది ఒక ప్రజారోగ్య



సమస్య. పొగాకు కంపెనీలపై గతంలో వచ్చిన తీర్పుల మాదిరిగా, ఇప్పుడు సోషల్ మీడియా కంపెనీల బాధ్యతపై కూడా ప్రపంచవ్యాప్తంగా చర్చ ప్రారంభమైంది. ఇది ఒక కొత్త దిశలో ప్రారంభమైన మార్పు. ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది. మొత్తం బాధ్యత కంపెనీలదేనా? వినియోగదారుల బాధ్యత ఏమిటి? తల్లిదండ్రుల పాత్ర ఏమిటి? సమాధానం సులభం కాదు. కానీ స్పష్టమైన విషయం ఏమిటంటే.. ఇది ఒక సంయుక్త బాధ్యత. కంపెనీలు తమ ప్లాట్‌ఫారమ్‌లను బాధ్యతాయుతంగా రూపొందించాలి. ప్రభుత్వాలు నియంత్రణ చట్టాలు తీసుకురావాలి. తల్లిదండ్రులు పిల్లల డిజిటల్ అలవాట్లపై పర్యవేక్షణ చేయాలి. ముఖ్యంగా వినియోగదారులు తమ సమయాన్ని నియంత్రించుకోవడం నేర్చుకోవాలి. ఈ తీర్పు మరో ముఖ్యమైన సందేశాన్ని కూడా ఇస్తోంది. సాంకేతికత మన కోసం ఉండాలి.. మనపై ఆధిపత్యం కోసం కాదు. మన జీవితం సులభతరం చేయడానికి వచ్చిన సాధనాలు మన జీవితాన్ని నియంత్రించే స్థాయికి చేరుకుంటే, అది అభివృద్ధి కాదు. అది ప్రమాద సంకేతం. ఇప్పుడు ప్రపంచం ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. సోషల్ మీడియా భవిష్యత్తు ఎలా ఉండాలి? అది లాభాల కోసం పనిచేసే యంత్రంగానే కొనసాగాలా? లేక సమాజానికి మేలు చేసే బాధ్యతాయుత వేదికగా మారాలా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైనది. ఈ నేపథ్యంలో భారతదేశం వంటి యువ జనాభా అధికంగా ఉన్న దేశాలకు ఈ తీర్పు ఒక ముఖ్యమైన హెచ్చరికగా పరిగణించాలి. అల్లకల్లోలంలో సముద్ర వాణిజ్యం ఇప్పటికే మన దేశంలో చిన్న వయస్సు పిల్లల నుంచి కాలేజీ యువత వరకు సోషల్ మీడియా వినియోగం విపరీతంగా పెరిగింది. రోజుకు గంటల కొద్దీ ఫోన్‌లకు పరిమితమవుతున్న జీవితం వారి చదువు, వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతున్నది. అయితే ఇప్పటివరకు దీనిని ఒక సామాన్య జీవనశైలి మార్పుగా మాత్రమే చూస్తున్నాం గానీ, ఒక ప్రజారోగ్య సమస్యగా చర్చించలేదు. ఇప్పుడు ఆ దిశగా ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ప్రత్యేకంగా పాఠశాల స్థాయి నుంచే డిజిటల్ వినియోగంపై అవగాహన కల్పించడం అత్యంత అవసరం. పిల్లలకు సోషల్ మీడియా ప్రయోజనాలు మాత్రమే కాకుండా ప్రమాదాల గురించి కూడా చెప్పాలి. డేటా రక్షణ, ఆల్గారిథమ్ పారదర్శకత వంటి అంశాలపై కఠినమైన విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో పలు దేశాలు ఇప్పటికే ఈ దిశగా చర్యలు ప్రారంభించాయి. భారత్ కూడా వెనుకబడకూడదు. సోషల్ మీడియాను పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు, అవసరమూ కాదు. కానీ దాన్ని నియంత్రణలో ఉంచే సామాజిక బాధ్యతను మాత్రం విస్మరించలేము. కాలిఫోర్నియా కోర్టు తీర్పు ఇచ్చిన సందేశం స్పష్టంగా ఒకటే.. సాంకేతికత మనిషి జీవితాన్ని మెరుగుపరచాలి గానీ, మనిషిని తన ఆధీనంలోకి తీసుకోవడానికి కాదు. ఈ సత్యాన్ని గుర్తించే సమాజమే భవిష్యత్తులో ఆరోగ్యకరమైన డిజిటల్ సంస్కృతిని నిర్మించగలదు. కాలిఫోర్నియా కోర్టు తీర్పు ఒక కేసుకు మాత్రమే సంబంధించినది కాదు. ఇది డిజిటల్ యుగానికి ఇచ్చిన హెచ్చరిక. మనం ఇప్పటికైనా జాగ్రత్త పడకపోతే, డిజిటల్ డ్రగ్ అనే పదం, పెను ముప్పుగా మారే ప్రమాదం పొంచి ఉంది.

# లొంగిపోయిన మావోయిస్ట్ నారాయణరావు

## వారికి పరిహారం అందిస్తామన్న డిజిపి

## ఎపి నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని ప్రకటన

## మావోయిస్ట్ ఉద్యమం క నుమరుగైందన్న నారాయణ

**అమరావతి,**

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెన్నూరు నారాయణ రావు అలియాస్ సోమన్న ఏపీ డీజీపీ ముందు లొంగిపోయారు. దాదాపు 36 సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన నారాయణ సహా మొత్తం 9 మంది సభ్యులు పోలీసుల ఎదుట లొంగి పోయారు. లొంగిపోయిన వారిలో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టుల లొంగుబాటుపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ముగింపు దశకు చేరుకున్నాయని, ఏపీ ఇప్పుడు నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని డిజిపి అన్నారు. అందరి కృషితో ఇది సాధ్యమైంది. కాల్పులు కూడా జరిగాయి, లొంగుబాట్లు కూడా జరిగాయి. మా పిలుపునకు స్పందించి 9 మంది లొంగిపోయారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల సదుపాయాలు అందిస్తామని వెల్లడించారు. చెన్నూరు నారాయణకు ప్రభుత్వం నుంచి రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. మిగతా వారికి 24.20 లక్షలు అందిస్తున్నాం' అని చెప్పారు. మావోయిస్టు అగ్రనేత గణపతి కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతి, భద్రతలు మరింత బలపడుతున్నాయని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మావోయిస్టు నారాయణ మాట్లాడుతూ.. గతంలో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారాయని చెప్పారు. దేశంలో మావోయిస్టు ఉద్యమం ఇప్పుడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. సాయుధ పోరాటాన్ని వదిలి.. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని తాను లొంగిపోయినట్లు నారాయణ చెప్పుకొచ్చారు. 1990లో ఉద్దానంలో ప్రజా ఉద్యమానికి ఆకర్షితులు అయ్యాను. అప్పుడే మావోయిస్టు పార్టీలో చేరాను. పార్టీ తీర్మానాలకు పరిస్థితులకు విరుద్ధంగా పార్టీ నిర్ణయాలు తీసుకోవటంతో ఈ పరిస్థితి వచ్చింది. మావోయిస్టు పార్టీ పరిస్థితులకు అనుగుణంగా అప్డేట్ అవలేదు, అందుకే ఏవోబీ సహా దేశ వ్యాప్తంగా పార్టీ కనుమరుగు అయింది' అని నారాయణ వివరించారు. 'సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పార్టీ సిద్ధాంతాలు మారలేదు. అందువల్లే పార్టీ ఇలా అయింది. పార్టీ హత్య చేసిన ఘటనల్లో నేను కూడా భాగస్వామి అయ్యాను. అయితే పార్టీ నిర్ణయాల్లో భాగంగా మాత్రమే అవి జరిగాయి. నాకు ఎవరితో వ్యక్తిగత విభేదాలు, శత్రువుత్వం లేదు. జరిగిన ఘటనకు నేను పశ్చాత్తాపపడుతున్నా' అని మావోయిస్టు నారాయణ చెప్పారు. నారాయణరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు



అనుకూలంగా పనిచేశాను. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖలో పనిచేశాను. నేను మావోయిస్టు ఉద్యమాల్లో చేరినపుడు పరిస్థితులు, ఇప్పుడు చాలా మారాయి. మేం పనిచేసిన ఆదివాసీ అటవీ ప్రాంతంలో అనేక మార్పులు వచ్చాయి. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తోంది. ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా పార్టీ అప్డేట్ కాకపోవటమే ఈ వైఫల్యానికి కారణం. వాస్తవ మండలం బాతుపురం. ఆయన దాదాపు 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. 1990లో పీపుల్స్ వార్‌లో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. మిలిటరీ ఆపరేషన్స్‌లో దిట్ట అనే పేరు నారాయణకు ఉంది. ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో కీలకంగా వ్యవహరిస్తూ.. పార్టీ ఎదుగుదలకు కృషి చేశారు. ఏపీ, ఒడిశాల్లో అనేక కేసులు ఆయనపై ఉన్నాయి.

# హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి అభివృద్ధి

## యువత రాజకీయాల్లోకి రావాలి...టిడిపి అవకాశం ఇస్తుంది

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం

## సూల్లూరుపేటలో టిడ్కో ఇళ్లను పంపిణీ


## రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మందికి సొంతిల్లు

## ఇంద్ల పండగ జరుగుతోందన్న సిఎం చంద్రబాబు

## గత వైసిపిది పనికిమాలిన ప్రభుత్వం అంటూ విమర్శలు

తిరుపతి,

రాజధాని అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం అని సిఎం చంద్రబాబు అన్నారు. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వేదికగా 2.50 లక్షల ఇళ్లను లబ్దిదారులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మొత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మొదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లను మొత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపు కుంటున్నాం. ఇది ఒక చరిత్ర. మీ అందరిలో ఆనందం చూస్తుంటే, నా జన్మ ధన్యమైందని అనిపిస్తోందని అన్నారు. భవిష్యత్తులో మీకన్నీ శుభాలే జరగాలని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు గుడిసెల్లో ఉండేవారం. ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇవ్వాలని, పక్కా ఇళ్ల నిర్మాణాలకి యుగపురుషుడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనేది టీడీపీ సిద్ధాంతం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో వ్యవస్థలని అస్తవ్యస్తం చేశారు. అన్నింటినీ సరిచేస్తున్నాం. ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్లు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది. ఎక్కడ చూసినా అవినీతి, అధికార దుర్వినియోగం. రూ.174కోట్లు లబ్దిదారులు కడితే వాటినీ మాయం చేశారు. 82 వేల కుటుంబాలకి ఆ డబ్బును అకౌంట్లలో వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని దారి మళ్లించారు. నివాస యోగ్యంకాని స్థలాల్లో ఇళ్లు కట్టించారు. వైజాగ్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నారు కానీ పేదలకి ఇళ్లు ఇవ్వడానికి మనసు రాలేదు. అంత పనికిమాలిన ప్రభుత్వాన్ని నేను నా జీవితంలో చూడలేదు. పేదలు ఉండాల్సింది మురికివాడల్లో కాదు. ఇలాంటి టిడ్కో ఇళ్లలో ఉండాలి. మీలో ఆశలు చిగురించాలి. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తాం. బ్రహ్మాండంగా ఇళ్లు కట్టించి, పేదలకి ఒక ఆస్తి కల్పిస్తాం. ప్రతి ఇంటికీ అెౌఉ కనెక్షన్ ఉండాలి. దానికి కూడా రాయితీ ఇస్తాం. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలని పథకం మొదలెడితే దాన్నీ పాడు చేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ప్రతి ఇంట్లో ఎక్కడికక్కడ విద్యుత్ తయారు చేసుకునే అవకాశం కల్పించాం. ఎస్సీలు, ఎస్టీలకి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకి రూ.20 వేలు రాయితీ ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలని పారిశ్రామికవేత్తలని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో మహిళలకి సీట్లు పెరగబోతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరాన్ని నాశనం చేశారు. గోదావరి పుష్కరాలకంటే ముందుగానే పోలవరాన్ని పూర్తి చేస్తాం. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తాం. బాగా పనిచేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తాం. ప్రజలు మెచ్చేలా నాయకులు, అధికారులు పనిచేయాలి. ఎమ్మెల్యేల పనితీరు బాగాలేకపోతే ఊరుకునేది లేదు. టెక్నాలజీ ఉపయోగించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం. పెన్షన్ల పంపిణీని రియల్‌టైమ్ మానిటర్ చేస్తున్నాం. బాగా పనిచేస్తున్న అధికారులను అభినందిస్తాం. పనిచేయని అధికారులతో పని చేయించడం మా బాధ్యతని అన్నారు.



న్యూస్ వార్
వార్తా పత్రిక

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయునికి డాక్టరేట్

### పలువురి ఉపాధ్యాయుల అభినందనలు



మండలంలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సూర్యాపేట పట్టణానికి చెందిన పులిపాటి క్రాంతి కుమార్ కి అరుదైన గౌరవ డాక్టరేట్ దక్కింది జువాలాజీ (జంతు శాస్త్రం) లో పిహెచ్. డి ప్రధానం చేసినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్స్ తెలిపారు క్రాంతికుమార్ జంతు శాస్త్రంలో టెర్మీటిసైడల్ అండ్ బయో కెమికల్ ఆక్టివిటీ ఆఫ్ టెర్పినాయిడ్స్అండ్ ఆల్కలాయిడ్స్ఆన్ఇండియన్ వైట్ టెర్మిట్ ఓడొంటోటర్మెస్ ఓబెసస్ ఇన్ విట్రో,ఇన్ వైవో అండ్ మెకనిస్టిక్ ప్రాపర్టీస్ అనే అంశం మీద డాక్టర్ ఆప్కా నాగేశ్వరరావు పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథం సమర్పించారు సూర్యాపేట, ఆర్.కె గార్డెన్ కు చెందిన పులిపాటి క్రాంతి కుమార్ సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి, సూర్యాపేటలో పాఠశాలలో ప్రాథమిక విద్య, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి పీజీ ని ఉస్మానియా విశ్వ విద్యాలయం ద్వారా పూర్తి చేశాడు ప్రస్తుతం అనాజీపురంలోని ఆదర్శ పాఠశాలలో పిజిటి జువాలాజీ ఉపాధ్యాయునిగా, బయాలజీ జిల్లా రిసోర్స్ పర్సన్ గా విధులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు క్రాంతి కుమార్ ను అభినందించారు...

## పదవీ విరమణ అభినందన సభ



రాజాపేట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేమిలస్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముప్పారపు శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ మంగళవారం వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ రెడ్డి మంచికి మారుపేరు అని ఉద్యోగరీత్యా, పి ఆర్ టి యు అభివృద్ధికి చేసిన కృషిని పి ఆర్ టి యు నాయకులు పలువురు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసి తీర్చిదిద్ది బావి భారత పౌరులు తయారు చేయడంలో తనదైన శైలిలో కృషి చేశారని పేర్కొన్నారు. విద్యార్థులకు మార్గదర్శిగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేశారు. పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతూ భవిష్యత్తులో వారి సహాయ సహకారాలు ఈ సమాజానికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మధుసూదన్, గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి మండల శాఖ అధ్యక్షులు సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటే బాలరాజు, కార్యదర్శి వంశీధర్ , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, ప్రభాకర్ , తడక రాజు, శ్రీనివాస్ రెడ్డి, భారతి, బావిక, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తిచేయాలి

### - సి.పి.ఐ(ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్



జిల్లా కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనిలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని సి.పి.ఐ (ఎం–ఎల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనిని త్వరగా పూర్తిచేయాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం కోసం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని తలంచి, కాంట్రాక్టర్ కేఎన్ఆర్ కు పనులను అప్పగించడం జరిగిందన్నారు. ఈ డ్రైనేజీ వ్యవస్థను ఆరు నెలల లోపు పూర్తిగా నిర్మించి పట్టణానికి అందించవలసి ఉన్నదని కానీ నేటి వరకు కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పనులు ఉందన్నారు. అతుకుల గతుకుల రోడ్లమీద ప్రయాణం చేస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురై, అంగవైకల్యం చెందుతున్నారని ఆవేదన చెందారు. అధికారులు కాంట్రాక్టర్ తో పనులు వేగవంతంగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, నాయకులు పేర్ల నాగయ్య, గోగుల వీరబాబు, మారసాని చంద్రకళ, జయమ్మ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# జిఎం సీతారాం నాయక్ ను సన్మానించిన ఎఐబిఎస్ఎస్ నాయకులు



జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ గా విధులు పొందుతూ ఉద్యోగ విరమణ పొందిన తేజావత్ జయసీతారాం నాయక్ ను ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన సీతారాం నాయక్ ఉన్నత చదువులు చదివి 1989లో ఉద్యోగంలో చేరినట్లు చెప్పారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ ఉద్యోగిగా వివిధ హోదాలో ఎన్నో ఉత్తతమైన సేవలు అందించారని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవలో భాగస్వామి కావాలన్నారు. నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఐఇఓ భాను నాయక్, ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, రాష్ట్ర కార్యదర్శి ధరావత్ వీరన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్, ఎపిఎం నర్సింహా నాయక్, ఎఐబిఎస్ఎస్ మాజీ అధ్యక్షులు బాబు నాయక్,

# విద్యాప్రేరణకు నిలయంగా ప్రభుత్వ లైబ్రరీ

-లైబ్రరీ అభివృద్ధికి గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు ప్రోత్సాహం

-చదువుపై ఆసక్తి పెంపొందించాలనే ఆయన దూరదృష్టి,తీసుకున్న చర్యలు ప్రశంసనీయం

-విద్య,జ్ఞానం పెంపోందించాలన్న గొప్ప సంకల్పంతో లైబ్రరీలు అభివృద్ధి చేస్తున్న కోట రాజబాపు.

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ లైబ్రరీ ఈ రోజుల్లో విద్యా ప్రేరణకు నిలయంగా మారింది. లైబ్రేరియన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న టీచర్ భాగ్యలక్ష్మి కృషితో ఈ లైబ్రరీ కొత్త ఊపిరి పొందింది.పైన కనిపిస్తున్న దృశ్యం చూస్తేనే లైబ్రరీ వాతావరణం ఎంత సానుకూలంగా మారిందో అర్థమవుతుంది. చిన్నారులు ఆసక్తిగా పుస్తకాలు చదువుతూ, తమ జ్ఞానాన్ని పెంచుకుంటూ ఉండటం ఎంతో ఆనందదాయకం. టీచర్ భాగ్యలక్ష్మి పిల్లలకు పఠనపు అలవాటు పెంపొందించే దిశగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, వారికి సరైన మార్గదర్శనం చేస్తున్నారు.మహాదేవపూర్‌లో బాధ్యతలు స్వీకరించిన తర్వాత లైబ్రరీకి వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.ప్రతి రోజు పత్రికలు చదివేందుకు, వివిధ అంశాలపై పుస్తకాలు చదవడానికి యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం ద్వారా వారికి ఎంతో మేలు చేస్తున్నారు. అలాగే స్కూల్ పిల్లల కోసం కథా పుస్తకాలు, విజ్ఞాన వనరులు సమకూర్చి, వారి చదువుపై ఆసక్తిని పెంచుతున్నారు.ఈ అభివృద్ధి వెనుక జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు ప్రోత్సాహం,మార్గదర్శకత్వం ఎంతో ముఖ్యమైనది. ఆయన నిరంతర పర్యవేక్షణ, లైబ్రరీ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు వల్లనే ఈ స్థాయిలో మార్పు సాధ్యమైంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా చదువుపై ఆసక్తి పెంపొందించాలనే ఆయన దూరదృష్టి, తీసుకున్న చర్యలు ప్రశంసనీయమైనవి.మొత్తానికి కోట రాజబాపు ప్రేరణతో మరియు టీచర్ భాగ్యలక్ష్మి కృషి మహాదేవపూర్ లైబ్రరీ జ్ఞానం పంచే కేంద్రంగా అభివృద్ధి చెంది, విద్యార్థులు, యువతకు మార్గదర్శకంగా నిలుస్తోంది.

# శ్రీశ్రీశ్రీ జాంపులాల్ జాతరను విజయవంతం చేయాలి

### - సర్పంచ్ ధరావత్ ధరావత్ సుశీల రమేష్ నాయక్



ఈనెల 2,3 తేదీల్లో జరిగే శ్రీశ్రీశ్రీ చాంపూలాల్ జాతరలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ ధరావత్ సుశీల రమేష్ నాయక్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సుమారు 150 సంవత్సరాల క్రితం నుండి కొలిచిన వారికి కొంగుబంగారంగా వరాలు ఇస్తున్న స్వామివారి జాతరకు వస్తున్న భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం శ్రీరామ నవమి పండుగ తరువాత వచ్చే గురువారం రోజున జాతర నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధితో పాటు సౌకర్యాల ఏర్పాటుకు సహకరిస్తున్న ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి



నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, జిల్లా నాయకులు గుగులోతు నాగు నాయక్, పాండు నాయక్, రవి నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**పూజా కార్యక్రమాలు:**

మార్చి 31న మంగళవారం సాయంత్రం 5 గంటలకు దిష్టిపూజతో ప్రారంభమై ఏప్రిల్ 1న ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 8 గంటల నుండి అష్టలక్ష్మీ కుంకుమ పూజ, మహాగణపతి పూజ, హోమం, 2న ఉదయం 4 గంటల నుండి భోగ్ భండార్ ప్రారంభమై, 8 గంటలకు ప్రదక్షిణలు ప్రారంభమవుతాయి.

## పాఠశాలకు నేమ్ బోర్డ్ బహుకరణ

మండలంలోని అనాజిపురం తెలంగాణ ఆదర్శ పాఠశాలకు స్కూల్ నేమ్ బోర్డ్ బహుకరించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కోడి లింగయ్య తెలిపారు మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మండలంలోని న్యూ బంజారా హిల్స్ తండా గ్రామానికి చెందిన ధారావత్ కవిత రవీందర్ నాయక్ (సర్పంచ్) కుమారుడు దారావత్ తేజస్ రూ.5వేల విలువైన స్కూల్ నేమ్ డైరెక్షన్ బోర్డును పాఠశాలకు బహుకరించినట్లు తెలిపారు ఈ బోర్డు ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు,తల్లిదండ్రులు, సందర్శకులకు తెలంగాణ మోడల్ స్కూల్ అనాజీపురం కు సులభంగా మార్గం తెలియజేయబడుతుందనీ పాఠశాల అభివృద్ధికి, గుర్తింపు పెంపుకు ఎంతో ఉపయోగం అన్నారు సహకారం అందించిన దారావత్ తేజస్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## తాళాలు వేసి ఉన్న ఇండ్లలో చోరీ

తాళాలు వేసి ఉన్న ఇండ్లలో చోరీ జరిగిన సంఘటన రాజాపేట మండలం నిమిల గ్రామంలో చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే నెమల గ్రామం బుడగ జంగాల కాలనీ కాలనీకి చెందిన మోతే చిన రాములు, వారణాసి సమ్మయ్య, మోతే నర్సింలు గత కొన్ని రోజుల క్రితం వ్యాపార నిమిత్తం వెళ్లి తిరిగి మంగళవారం వచ్చేసరికి వారి ఇంటి తాళాలు తీసి ఉండడం చూసి ఇంటి లోపటికి వెళ్లి చూడగా తమ ఇండ్లలో చోరీ జరిగిందని తెలుసుకొని ఇట్టి విషయం స్థానిక పోలీసు వారికి తెలియజేశారు. వెంటనే స్థానిక ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బృందం చేరుకొని విచారణ చేపట్టారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని ఎస్సై లింగారెడ్డి తెలిపారు. సందర్భంగా ఎస్ఐ లింగారెడ్డి మండలంలోని గ్రామాల ప్రజలు అవసరాల నిమిత్తం ఊరికి వెళ్లేటప్పుడు విలువైన వస్తువులు ఇంట్లో పెట్టకూడదని, పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,